RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 12 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 370 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

- బ్రిక్స్ దేశాలు దీన్ని వాడుకోవచ్చు: మోదీ
- ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపర ఆంక్షలు పెరుగుతుంటే, భారత్ ఆర్థిక బంధాల్ని బలోపేతం చేస్తుందన్న మోదీ
- వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక అని ప్రస్తావించిన పుతిన్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందన్న ఇరాన్ అధ్యక్షుడు
- ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోంది

# కులగణన తప్పనిసరి

- బీసీల జనాభా లెక్కలు తేల్చాలి..
- కులగణన చేపట్టాలి
- బీసీ రిజర్వేషన్లు దానం కాదు.. హక్కు: మంత్రి వాకిటి శ్రీహరి
- కేంద్ర జనగణనలో బీసీల కులగణన తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్



హైదరాబాద్

దేశవ్యాప్తంగా బీసీల జనాభా ఎంత ఉందో కచ్చితంగా తేల్చడంతోపాటు.. వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణనపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు ఎవరో ఇచ్చిన దానం కాదని, సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా సాగిన పోరాటం ఫలితంగా లభించిన హక్కు అని స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం చేయాలంటే ముందుగా వారి జనాభా ఎంత ఉందో - మిగతా3లో

# విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం



- బడ్జెట్‌లో విద్యకు 15 శాతం కేటాయించాలనేదే నా లక్ష్యం
- విద్యారంగంలో ఉత్తమ విధానాలు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నా
- ఏడాదిలో విద్యకు రూ.27,663 కోట్లు కేటాయించాం
- పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు
- మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నాం
- శాసనసభ సమావేశాల్లో భాగంగా విద్యాశాఖపై జరిగిన చర్చలో సీఎం

హైదరాబాద్

విద్యే జీవితాలను మార్చే శక్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుకు దూరమైతే ఎంత ఆస్తి ఉన్నా సామాజికంగా వెనుకబడే పరిస్థితి ఉంటుందని చెప్పారు. 2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందన్నారు. అక్షరం ఒక్కటే మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నామని అసెంబ్లీలో తెలిపారు. బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలనేదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అందరూ జెన్?జీ గురించి అలోచిస్తుంటే తాను జెన్ ఆల్ఫా, జెన్ బీటా గురించి కూడా ఆలోచిస్తున్నానన్నారు. దేశం భవిష్యత్ తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసించానని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ విద్యా విధానాలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా విద్యాశాఖపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యకు రూ.18,955 కోట్లు కేటాయిస్తే - మిగతా3లో

BRICS 2026

## బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

- ఏఐ నుంచి వాణిజ్యం వరకు వీటిపైనే ఫుల్ ఫోకస్!
- శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు సర్వం సిద్ధం
- ఈ మెగా సదస్సుకు హాజరుకానున్న ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు
- ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రానుండటం ఆసక్తి



## 'భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే'

- కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు- బీజేపీ కౌంటర్!
- రష్యాతో మైత్రి క్రెడిట్‌కు సంబంధించి కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం
- రష్యాతో బలమైన సంబంధాలకు నెహ్రూనే కారణమంటున్న కాంగ్రెస్
- దేశాన్ని కాంగ్రెస్ ముంచితే మోదీ నిర్మించారని బీజేపీ కౌంటర్!



## పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు

- అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం
- మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం
- తెలంగాణ మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- హైదరాబాద్ వెలుపల 9 కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌కు ప్రాతినిధ్యం
- ప్రజా జీవితంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమన్న ప్రభుత్వం
- బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, సీపీఐ సభ్యులు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మరో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే బిల్లుకు శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పురపాలక పరిపాలనలో, విధాన నిర్ణయాల్లో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు 'తెలంగాణ మున్సిపాలిటీల (నాలుగో సవరణ) బిల్లు, 2026'ను సభలో ప్రవేశపెట్టారు. 2019 నాటి తెలంగాణ మున్సిపాలిటీల చట్టానికి ఈ బిల్లు సవరణలు ప్రతిపాదిస్తుంది. దీని ప్రకారం, హైదరాబాద్ కోర్ అర్బన్ - మిగతా3లో

# గ్రీన్ ఎనర్జీని బలోపేతం చేయడమే లక్ష్యం

- రైతుల మోటార్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోము
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కేంద్రం తెచ్చిన ఆర్‌డీఎస్ఎస్ పథకంలో ఎక్కడా రైతుల వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలనే నిబంధన లేదు
- ఎంపిక చేసిన గ్రామాల్లో మైక్రో గ్రిడ్ల నిర్మాణం
- థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముంది



హైదరాబాద్

రైతుల మోటర్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోమని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను అప్‌గ్రేడ్ చేయడానికే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్‌డీఎస్ఎస్ పథకాన్ని వినియోగించుకుంటామన్నారు. అందులో ఎక్కడా వ్యవసాయ మోటర్లకు మీటర్లకు పెట్టాలనే నిబంధన లేదని భట్టి విక్రమార్క తెలిపారు. అలాంటి భయాందోళన సృష్టించవద్దని ఆయన సూచించారు. థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించడానికి ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్లు, 53 లక్షల గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం 5,000 కోట్లు చెల్లిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ విధంగా కేవలం సబ్సిడీల రూపంలోనే ఏటా దాదాపు రూ.19,000 కోట్లు ఖర్చవుతోందని ఆయన వివరించారు. ఈ నిధులను సోలరైజేషన్ వైపు మళ్లిస్తే ఖజానాపై భారం తగ్గడంతో పాటు రైతులు స్వయంసమృద్ధి సాధిస్తారన్నారు. పగటిపూట లభించే సోలార్ విద్యుత్ రాత్రివేళ అందుబాటులో ఉండనందున, ఎంపిక చేసిన గ్రామాల్లో బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్‌తో మైక్రో గ్రిడ్లను నిర్మిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ విద్యుత్‌తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ద్వారా గ్రామాలకు విద్యుత్ ఇచ్చే 'మైక్రో గ్రిడ్' ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా(పైలట్) చేపట్టామని- మిగతా3లో



## ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు పుతిన్ సవాల్

- 'బ్రిక్స్' బలమేంటో చెప్పిన రష్యా అధ్యక్షుడు!
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40 శాతానికి పైగా ఉందన్న పుతిన్



## యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

- విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్‌లీక్, అధిక ఫీజుల గురించి ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు
- వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమన్న ప్రతిపక్షనేత

మహాన్ న్యూస్

## గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం



**నిర్మల్ జిల్లా మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, సెప్టెంబర్ 11** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలో రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు తానూర్ మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామ సర్పంచ్‌లు, విద్యుత్, పంచాయతీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదోల్ జ× రవీందర్ నాయక్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా చర్యలు, విద్యుత్ భద్రత, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడటం, ఊరేగింపుల సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాలపై విలువైన సూచనలు చేశారు. అలాగే ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలను మండపాల నిర్వాహకులు మరియు గ్రామ సర్పంచ్‌లకు తెలియజేసి, గణేష్ ఉత్సవాలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ముదోల్ జ× రవీందర్ నాయక్, తానూర్ ఫీణూ శ్రీధర్, తానూర్ ూ× జుబేర్, ఫీూ అమీర్, విద్యుత్ శాఖ అధికారులు, తానూర్ సర్పంచ్ మాధవరావు, ఇతర గ్రామాల సర్పంచ్‌లు, గణేష్ మండపాల నిర్వాహకులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డివిజన్లో నేషనల్ హైవే వారు వేస్తున్న రోడ్ వల్ల ప్రతి ఒక్క కాలనీ సభ్యులు అవస్థలు పడుతున్నారు అని తెలిసి ఈరోజు నేషనల్ హైవే,ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ డిపార్ట్మెంట్ అధికారులతో డివిజన్లో పర్యటన.



గత ఎన్నో రోజుల నుంచి రామచంద్రపురం నుంచి లింగంపల్లి వరకు జరుగుతున్న 6 లైన్ రోడ్ పనులలో భాగంగా రోడ్డు విస్తరణ చేస్తున్న ప్రక్రియలో రామచంద్రపురం డివిజన్ ఉన్న ఓల్డ్ రామచంద్రపురం,సాయి నగర్ కాలనీ,వాసవి నగర్ కాలనీ,మల్లికార్జున నగర్ కాలనీ,మయూరి నగర్,కాకతీయ నగర్,శ్రీ సాయి నగర్,అశోక్ నగర్ లో కాలనీ వెలుపలకు వెళ్లాడని కనెక్టింగ్ రోడ్ లలో ర్యాంపులు వెళ్లకుండా ప్రజలకు రానుపోను ఇబ్బందులు పడుతున్నారు అని చాలా మంది అదే గుంతల మయంగా మారిందని అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని నేషనల్ హైవే అథారిటీ ఆఫీసర్ స్వామి,ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్ రెడ్డి,లా అండ్ ఆర్డర్ ఉన్నత అధికారులతో కలిసి పర్యటించి,వెంటనే రెండు మూడు రోజులలో ప్రతి ఒక్క కాలనీ ముఖద్వారం వద్ద బీటీ తో రాంప్ వేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలి అని ఆదేశించిన తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు. అలాగే రామచంద్రపురం రైల్వే ట్రాక్ వద్ద రెండు మూడు రోజుల క్రితం మూసివేసిన యూ టర్న్ వల్ల ప్రజలు యు టర్న్ చెయ్యాలంటే పాత టోల్ గేట్ వద్దకు వెళ్ళడానికి ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని అని వెంటనే ఇక్రిశాట్ ముందు యూ టర్న్ తియ్యాలి అని అధికారులకు ఆదేశించారు.

## విద్యుత్ కోతలపై రైతన్నల నిరసనగళం

**కూడవెల్లి వాగు బ్రిడ్జిపై రాస్తారోకో.. స్తంభించిన ట్రాఫిక్**

**దుబ్బాకలో ఎండిపోతున్న పంటలు.. ఆగ్రహించిన అన్నదాతలు**



**మహాన్ న్యూస్, దుబ్బాక, సెప్టెంబర్ 11:** ?పంటలకు సరిపడా విద్యుత్ అందక, మరోవైపు యూరియా దొరక్క కళ్లముందే పైర్లు ఎండిపోతుండటంతో ఆగ్రహించిన రైతాంగం రోడ్డెక్కింది. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని కూడవెల్లి వాగు బ్రిడ్జిపై శుక్రవారం రైతులు భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. జాతీయ ప్రధాన రహదారిపై వేలాదిగా తరలివచ్చిన అన్నదాతలు నిరసన తెలిపేందుకు బైఠాయించడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి తీవ్ర స్థాయిలో ట్రాఫిక్ స్తంభించింది. ?ఈ సందర్భంగా బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, రైతు అరిగే కృష్ణ మాట్లాడుతూ... దుబ్బాక నియోజకవర్గంలో రోజురోజుకూ విద్యుత్ కోతలు తీవ్రమవుతున్నాయని, పంటలు ఎండిపోయి తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా పునరుద్ధరించకపోతే ముందు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే సమస్యను పరిష్కరించకపోతే సిద్దిపేట విద్యుత్ కార్యాలయంతో పాటు నియోజకవర్గంలోని సబ్‌స్టేషన్లను ముట్టడిస్తామని తెగేసి చెప్పారు. ?ఇదే సమయంలో సకాలంలో యూరియా లభించక పంట దిగుబడులు దెబ్బతింటున్నాయని, అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో సమాచారం అందుకున్న భూంపల్లి పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.

## బీసీ కులగణన వెంటనే చేపట్టాలి జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

**నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీసీల ధర్మపోరాట దీక్ష**





**నిర్మల్, సెప్టెంబర్ 11:** దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణనలో బీసీ కులగణనను వెంటనే చేపట్టి, బీసీల అన్ని ఉపకులాలను పూర్తిస్థాయిలో లెక్కించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీసీల ధర్మపోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, జిల్లా నాయకులు మ్యాక ప్రేమ్ కుమార్, పురస్తు శంకర్ గార్లు మాట్లాడుతూ:-దేశ జనాభాలో బీసీలు గణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికీ, వారి కచ్చితమైన జనాభా, ఉపకులాల వారీగా సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై పూర్తి స్థాయి గణాంకాలు అందుబాటులో లేవని తెలిపారు. బీసీల జనాభా ఎంత ఉందో శాస్త్రీయంగా, పారదర్శకంగా తెలుసుకోవడానికి కులగణన అత్యంత అవసరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీలను ప్రత్యేకంగా లెక్కించడంతో పాటు, ప్రతి బీసీ ఉపకులాన్ని కూడా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉపకులాల వారీగా జనాభా వివరాలు అందుబాటులోకి వస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం మరియు రిజర్వేషన్ల విషయంలో సామాజిక న్యాయాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. జనాభా ఎంతో తెలుసుకోకుండా, వారి అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు ఎలా రూపొందిస్తారు? అని ప్రశ్నించారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్‌ను గుర్తించి, ఆలస్యం చేయకుండా జనగణనలో బీసీ కులగణనను చేర్చాలని కోరారు. బీసీ కులగణన అనేది కేవలం ఒక కులానికి సంబంధించిన అంశం కాదని, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మరియు రాజ్యాంగబద్ధమైన హక్కులకు సంబంధించిన అంశమని నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీ కులగణనకు స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని, బీసీ ఉపకులాలన్నింటినీ పూర్తిస్థాయిలో లెక్కించి అధికారిక గణాంకాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. ఈ ధర్మపోరాట దీక్షలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరవేణి నర్సగౌడ్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్ సోన్ మండల అధ్యక్షులు మ్యాక ప్రేమ్ కుమార్ నాయకులు పురస్తు శంకర్ మేడిచెల్మ రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ రూరల్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ బీజేపీ నాయకులు దావ సాయన్న కాంగ్రెస్ నాయకులు సాలోకే కృష్ణ బీసీ నాయకులు అంబదాస్ లక్ష్మీనారాయణ వెంకట్ గౌడ్ తోట కుమార్ సిద్ధార్థ లక్మన్ పడాల రాజేందర్ గౌడ్ మల్లోల శ్రీనివాస్ ఆయుష్ ఓం ప్రకాష్ మాసయ్య ప్రభాస్ శివ తదితర బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు బీసీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ దీక్షలకు సంఘీభావంగా దళిత సంఘాల రాష్ట్ర నాయకులు మూడుసు సత్యనారాయణ గారు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు




**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబరు 11:** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, సంబంధిత వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ దుబ్బాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ కక్షతో తనపై తప్పుడు కేసు బనాయించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను అడ్డం పెట్టుకుని తనను బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, ప్రజాప్రతినిధుల పనితీరుపై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించడం తన బాధ్యతగా భావిస్తున్నానని మచ్చ శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశాలు, ఎమ్మెల్యే గత రాజకీయ వ్యవహారాలపై తన అభిప్రాయాలను విలేకరుల సమావేశంలో వెల్లడించినట్లు పేర్కొన్నారు. తన పత్రికా సమావేశం అనంతరం ఎమ్మెల్యే అనుచరులుగా భావిస్తున్న ఇద్దరు వ్యక్తులు తనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. అంతేకాకుండా తనను ఉద్దేశించి "మేము ఎస్సీలం... తస్మాత్ జాగ్రత్త" అంటూ బెదిరించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. ఒక సామాజిక వర్గం పేరును అడ్డం పెట్టుకుని తనను భయపెట్టడం, తప్పుడు కేసుల్లో ఇరికిస్తామని హెచ్చరించడం సరికాదన్నారు. తనకు ఎస్సీ సామాజిక వర్గంపై ఎలాంటి వ్యతిరేకత లేదని, ఆ సమాజాన్ని గౌరవిస్తానని మచ్చ శ్రీనివాస్ స్పష్టం చేశారు. అయితే కులం పేరును అడ్డం పెట్టుకుని బెదిరింపులకు పాల్పడితే ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు దెబ్బతింటుందని అన్నారు. ఎమ్మెల్యే పదవి ప్రజలు అప్పగించిన బాధ్యత అని, అధికారాన్ని ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడం లేదా తప్పుడు కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు- నిష్పక్షపాతంగా విచారణ జరపాలి-తనపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన వ్యక్తుల వెనుక ఎవరున్నారు? వారిని ఎవరు ప్రేరేపించారు? తనను ఎందుకు బెదిరించారనే అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని మచ్చ శ్రీనివాస్ కోరారు. తన వద్ద ఉన్న వీడియోలు, ఆడియోలు, ఫోన్ కాల్స్, సందేశాలు, సామాజిక మాధ్యమ పోస్టులు తదితర ఆధారాలను పరిశీలించాలని పోలీసులను కోరారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఈ వ్యవహారంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం ఉందా అనే అంశంపైనా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తన ప్రజాస్వామ్య హక్కని, బెదిరింపులకు భయపడి తన గొంతును మూయించుకోబోనని మచ్చ శ్రీనివాస్ అన్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టించే ప్రయత్నం జరిగితే చట్టపరమైన మార్గాల్లో పోరాడతానని తెలిపారు. ఈ సందర్భంగా పి.ఎస్.సి.ఎస్. వైస్‌చైర్మన్ కాల్వ నరేష్, పట్టణ అధ్యక్షుడు మల్లుగారి రామచంద్రారెడ్డి, వెంకటగిరి తండా సర్పంచ్ బానోతు రంజా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీరామ్ నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్, నక్క బాల వెంకన్న, జిల్లా కార్యదర్శులు సత్తు శ్రీనివాస్‌రెడ్డి, పిట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల,ఎమ్మెల్సీల అరాచకానికి నిరసనగా సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం లో కాంగ్రెస్ శ్రేణుల నిరసన కార్యక్రమం



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 11,** లిరామ్ నగర్ లోని జగ్గారెడ్డి నివాసం నుండి పాతబస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నిర్మల జగ్గారెడ్డి నిర్మల జగ్గారెడ్డి కామెంట్స్: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు అరాచకం, గుండాయిజం చేశారు .... అసెంబ్లీ లో ప్రజా సమస్యల పై మాట్లాడాల్సింది పోయి, అరాచకానికి పాల్పడటం దారుణం .. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి దారుణ ఘటన ఎక్కడా జరగలేదు ... వాళ్లకు వాళ్లే నెట్టుకుని, పోలీసులుపై దాడి చేసి, తిరిగి వారే బాధితులన్నట్టు ప్రవర్తిస్తటం సిగ్గు చేటు ... దళితుల వర్గాన్ని అవమానిస్తూ బి ఆర్ ఎస్ చేసిన వ్యాఖ్యలు, చర్యలు రాష్ట్రం అంతా చూశారు ... దళితులు నడిచారని నేలను పసుపునీళ్లతో శుద్ధి చేయడం, బి ఆర్ ఎస్ పార్టీ కుసంస్కారానికి, అనాగరిక చర్యలకు నిదర్శనం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందడం జీర్ణించుకోలేక బి ఆర్ ఎస్ అరాచకాలకు పాలపడుతున్నారు ... దళితులను అవమానిస్తున్న బిఆర్ఎస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

## బాసు జాతిన్ గారి వర్తంతి సందర్భంగా ఘన నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




బాజు జాతీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం స్వాతంత్ర సమరయోధుడు భారతీయ విప్లవకారుడు బాసు జతిన్ గారి జననము, 7 డిసెంబర్ 1879 రోజున మరణము 10 సెప్టెంబర్ 1915 అసలు పేరు జితేంద్రనాథ్ ముఖర్జీ భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ బెంగాలీ విప్లవకారుడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ప్రోత్సహించిన విప్లవ నాయకులు ఆయన ఒకరు బెంగాల్లోని విప్లవ సంస్థ జుగాంతర్ ప్రధాన నాయకుడిగా ఆయన ప్రసిద్ధి చెందాడు మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ సహకారంతో భారతదేశంలో తిరుగుబాటు సృష్టించాలని యత్నించిన జర్మన్ ప్లాట్ లో కూడా కీలక పాత్ర పోషించినాడు 8 డిసెంబర్ 1879 రోజున కుమార్ ఖలీ కుస్తీయా బెంగాల్ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 10 సెప్టెంబర్ 1915 వయస్సు 35 సంవత్సరములు మరణ స్థలము బాలసోర్ బీహార్ అండ్ ఒరిస్సా ప్రైవసీస్ బ్రిటిష్ ఇండియా భారతదేశం ఇతర పేర్లు చదువు కలకత్తా విశ్వవిద్యాలయం వృత్తి స్టేనోగ్రాఫర్ స్వాతంత్ర ఉద్యమం కార్యకర్త ఆర్గనైజేషన్ జుగాంతర్ ప్రసిద్ధి స్వాతంత్ర ఉద్యమం ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం పిల్లలు నలుగురు బాల్యం విద్య జతేంద్రనాత్మక అర్జీ అప్పటి బ్రిటిష్ భారతదేశంలోని బెంగాల్ ప్రెసిడెంట్ లోని కాయగ్రామ్ గ్రామంలో జన్మించినారు ప్రస్తుతం ఈ ప్రాంతం బంగ్లాదేశ్ లో ఉంది ఆయన తల్లిదండ్రులు శరత్ శశి దేవి తల్లి ఉమేష్ చంద్ర ముఖర్జీ తండ్రి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన జతిన్ తన మాతామహుల ఇంట్లో పెరిగినాడు బాల్యంలోనే జయ సాహసాలు శారీరక బలం నాయకత్వ లక్షణాలతో ప్రసిద్ధి చెందాడు 1895లో ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత కలకత్తా సెంట్రల్ కాలేజీలో ప్రస్తుతం కుదిరాంబోస్ కళాశాల లో చదువుకున్నాడు ఈ కాలంలో స్వామి వివేకానంద ఆలోచనలను ఆయనపై గాఢ ప్రభావం చూపాయి దేశసేన ఆత్మబలం యువశక్తి వంటి భావజాలాలు జతిన్ జీవిత దిశను ప్రభావితం చేశాయి భా షూ బిరుదు చతేంద్రనాథ్ ఒకసారి పులితో పోరాడి దానిని సంహరించిన సంఘటన కారణంగా భాషు పులి జతిన్ అనే పేరుతో ప్రసిద్ధి పొందారు ఈ సంఘటన ఆయన ధైర్యానికి ప్రతీకగా భావించబడింది విప్లవ కార్యకలాపాలు జతిన్ బెంగాల్లోని విప్లవ సంస్థ జుగాంతర్లు చేరి త్వరలోనే ప్రధాన నాయకుడు అయ్యాడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి సాయుధ పోరాటమే మార్గమని ఆయన విశ్వసించాడు ఆయన నాయకత్వంలో జుగాంతర్ సమస్త బెంగాల్ తో పాటు ఒడిశా ఉత్తర భారత దేశంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించింది 1908 ప్రాంతంలో బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ పై దాడి ప్రయత్నాలు నిధుల సమీకరణ కోసం విప్లవకారుల దోపిడీలు వంటి అనేక రహస్య కార్యకలాపాలకు ఆయన మద్దతు ఇచ్చాడు 19 అయితే తగిన ఆధారాలు లేకపోవడంతో విడుదల అయ్యాడు జర్మన్ ప్లాట్ మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతీయ సైనికులను తెలుగుబాటుకు ప్రేరేపించేందుకు జతిన్ ప్రయత్నించాడు జర్మనీ నుండి ఆయుధాలు మందు గుండు సామాజిక తెప్పించి సాయిల తిరుగుబాటు ప్రారంభించాలని ప్రణాళిక రూపొందించాడు ఈ ప్రణాళిక చరిత్రలో జర్మన్ ప్లాట్ గా ప్రసిద్ధి చెందింది బాలసోర్యుద్ధం మరణం 1915 సెప్టెంబర్లో బ్రిటిష్ పోలీసులు జతిన్ ఆయన సహచరులపై విస్తృతంగా గాలింపు ప్రారంభించారు జతిన్ తన సహచరులతో కలిసి ఒడిశాలోని మయూర్ అడవుల ద్వారా ప్రయాణించి బాలసోర్ సమీపంలోని ప్రాంతానికి చేరుకున్నాడు 1915 సెప్టెంబర్ తొమ్మిదిన బ్రిటిసైన్యం పోలీసులతో జరిపిన కాల్పులు బాలసోజంగా ప్రసిద్ధి చెందాయి ఈ యుద్ధంలో జతిన్ సహచరుడు చిత్తాప్రియ రాయి చౌదరి అక్కడికక్కడే మరణించగా జతిన్ తీవ్రంగా గాయపడ్డాడు అనంతరం బాలసూర్ ఆసుపత్రిలో 1915 సెప్టెంబర్ 10న మరణించినాడు ఈరోజు జతిన్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు పిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

మహాన్ న్యూస్

## మహాదేవి వర్మ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



స్వర్గస్తులు మహాదేవి వర్మ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 17 ఏప్రిల్ 1907 రోజున మరణము 11 సెప్టెంబర్ 1987 రోజున ఆధునిక హిందీ కవయిత్రులలో ఒకరు హిందీ సాహిత్యంలో చాయవాద యుగానికి మూల స్తంభాలుగా భావించబడే నలుగురు సాహిత్య కళాకారులను ఆమె ఒకరు ఆధునిక హిందీ కవిత్వంలో ఆమె సేవలకు గాను ఆమెను ఆధునిక మీరా అని కూడా అంటారు కవి సూర్యకాంత్ త్రిపాఠి విరాళా ఈమెను విశాల హిందీ మందిరపు సరస్వతిగా అభివర్ణించారు జననము 26 మార్చి 1907 ఫరూక్రాబాదు బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 11 సెప్టెంబర్ 1987 వయస్సు 80 సంవత్సరములు మరణ స్థలము అలహాబాద్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశం వృత్తి నవల రచయిత కవిత్రి భాష హిందీ జాతీయత భారతీయురాలు విద్య ఎంఏ సంస్కృతం అలహాబాద్ యూనివర్సిటీ సాహిత్య ఉద్యమం ఛాయావాద్ ప్రసిద్ధ రచయితలు యమ మేరా పరివార్ పాతికే సాతి ప్రసిద్ధి పురస్కారాలు పద్మభూషణ్ 1956 జ్ఞానపీఠ పురస్కారం 1982 దాంపత్య భాగస్వామి డాక్టర్ స్వరూప్ నారాయణ వర్మ స్వాతంత్రానికి పూర్వము భారతదేశంలోనూ స్వాతంత్ర భారత దేశంలోనూ నివసించిన ఆమె బహుళ సమాజంలో పనిచేస్తూనే భారత దేశంలో అంతర్లీనంగా ఉన్న ఉద్భేదాలను ఆక్రోదాలను చూసి పరిశీలించి అంధకారాన్ని పోగొట్టే దృష్టిని ఇవ్వడానికి ప్రయత్నించిన కవులలో ఒకరు భీమ కవితలే కాకుండా ఈమె చేపట్టిన సమాజ ఉద్ధరణ పనులు మహిళా చైతన్యం కోసం చేసిన కృషి ఈ దృష్టితోనే ప్రభావితమైనవి ఈమె మానసిక శోభను ఎంత హృద్యంగా వర్ణించిందంటే దీపా శిఖలో అది ప్రతి మనిషి యొక్క వేదనగా అందరి హృదయాలను హత్తుకుంది అది పాట పులికే కాకుండా సమీక్షలను కూడా లోతుగా ప్రభావితం చేసింది ఈమె ఖరీబోలి హిందీ మాండలికంలో వ్రాసిన కవితల్లో ఇప్పటివరకు కేవలం బ్రిడ్జ్ భాషలోనే సంభవమని అనుకున్నంత మృదువైన శబ్దాలను పలికించింది దీనికోసం ఆమె తన సమయంలో వాడకంలో ఉన్న సంస్కృత బెంగాలీ భాషలలోని మృదువైన పదాలను ఎన్నుకొని వాటికి హిందీ తొడుగులు తొలగించి సంగీతంతో పరిచయం ఉండటం వలన ఆమె పాటల నాత సౌకర్యం లయబద్ధమై వెంజనాల శైలి అనితర సాధ్యమైనది అధ్యాపకురాలిగా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి పదవి విరమణ చేసే కాలానికి ప్రయాగ మహిళా విద్యాపీఠం యొక్క ప్రధాన చార్యులు అయింది ఆమెకు బాల్య వివాహమైన జీవితం మొత్తం అవివాహితగా మాదిరిగానే గడిపింది ప్రతిభావంతమైన కవయిత్రి గద్య రచయితమైన మహాదేవి వర్మ సాహిత్య సంగీతాల్లో నైపుణ్యంతో పాటు చక్కటి చిత్రకారుని సృజనాత్మక అనువాదకురాలు కూడా ఆమెకు హిందీ సాహిత్యంలోని అన్ని ప్రతిష్టాత్మకమైన పురస్కారాలు అందుకున్న గౌరవము దక్కింది భారత సాహిత్య లోకంలో మహాదేవి వర్మ ధ్రువతారగా వెలుగుతున్నది గత శతాబ్దంలో అత్యంత లోక ప్రియమైన మహిళా సాహిత్య కారినిగా మహాదేవి వర్మ వెలుగుంది 2007లో ఈమె జన్మ శతాబ్ది ఉత్సవాలు జరుపబడినది పోస్టల్ స్టాంప్ 1991 సెప్టెంబర్ 16న ఆమె పేరు మీద భారత ప్రభుత్వం రెండు రూపాయల విలువగల పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది ఈరోజు స్వర్గీయ మహాదేవి వర్మ గారి వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు ప్రజల మనిషి మీ కర్నాటి

## కన్నయ్య లాల్ సథియా గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు




కనహయ్యలాల్ సేథియా గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 11 సెప్టెంబర్ 1919 రోజున మరణము 11 నవంబర్ 2008 ఒక ప్రసిద్ధ రాజస్థానీ మరియు హిందీ కవి ఆయన భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలో ప్రస్తుతం చూ రూ జిల్లా గా ఉన్న సుజంగడులో జన్మించినాడు రాజస్థాన్ ప్రజల మాతృభాష అయిన రాజస్థానీని కేంద్ర స్థాయిలో చేయడానికి ఆయన తీవ్రంగా మద్దతు ఇచ్చాడు ఆయన ప్రభుత్వ గుర్తింపు పొందిన స్వాతంత్ర సమరయోధుడు సాంఘిక కార్యకర్త సంస్కర్త పరోపకారి మరియు పర్యావరణవేత్త స్వాతంత్ర పోరాట సమయంలో తన జాతీయ వాద కవిత్వం ద్వారా యుగ చరనుడి పాత్రను నెరవేర్చిన వ్యక్తిగా ఆయన ప్రసిద్ధి చెందినాడు కన్నయ్య లాల్ సేతియా పుట్టింది 11 సెప్టెంబర్ 1919 సుజంగర్ చు రు జిల్లా రాజస్థాన్ భారతదేశం మరణము 11 నవంబర్ 2008 వయస్సు 89 సంవత్సరములు మరణ స్థలము కలకత్తా పశ్చిమబెంగాల్ భారతదేశం విద్య స్కాటిష్ చర్చి కాలేజ్ కలకత్తా విశ్వవిద్యాలయం వృత్తులు కవి స్వాతంత్ర సమరయోధుడు సంఘ సేవకుడు సంస్కర్త పరోపకారి పర్యావరణవేత్త ప్రసిద్ధి చెందింది భారత స్వాతంత్ర ఉద్యమ కాలంలో జాతీయవాద కవిత్వం పిల్లలు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె తల్లితండ్రులు జగన్ మాల్యా తండ్రి మనోహరీ దేవి తల్లి కుటుంబం కన్నెయ్యలాల్ తల్లితండ్రులు జగన్ మాల్ సీత్యా మరియు మనోహరీ దేవి అతను కలకత్తా విశ్వవిద్యాలయంలోని స్కాటిష్ చర్చ్ కళాశాల నుండి పట్టబదుడయ్యాడు అతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు పని అతని మొదటి సంకలనం రామునీయమై రా సోదరా చిత్రాలు మరియు ఉపమానాలతో సమృద్ధిగా ఉన్న సాంప్రదాయ నీతి బోధక కవిత్వ శైలిలో వ్రాయబడింది అవార్డులు కన్నయ్యలాల్ సేతియా తన లీల తంస రచనకు సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు అతను 1986లో జ్ఞానపీఠమూర్తి దేవి అవార్డు మరియు 1987లో సూర్య మల్ మిషన్ శేఖర్ అవార్డును అందుకున్నాడు అతనికి 2004లో పద్మశ్రీ పురస్కారం లభించింది హిందీ సాహిత్య సమ్మేళనం ప్రయాగ ద్వారా సాహిత్య వాచాపతి మరియు సాహిత్య అకాడమీ ఉదయపూర్ ద్వారా సాహిత్య మనిషి పురస్కారం పొందాడు అతను జాతీయవాది మరియు సామాజిక కార్యకర్త కూడా మరణము అతను 11 నవంబర్ 2008 రోజున పశ్చిమబెంగాల్లోని కలకత్తాలో మరణించినాడు ఈరోజు కన్నయ్యలాల్ సేతియా గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ టీచర్ సిటి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగాబాలు గారిచే శ్రమశక్తి కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్టించండి

**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్ శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం,సెప్టెంబర్ 11**



నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు లో శ్రీ వాగ్దేవి విద్యానికేతన్ హై స్కూల్ లో మట్టి గణపతిలను తయారు చేసిన విద్యార్థిని విద్యార్థులు. అందరూ మట్టి గణపతినే ప్రతిష్టాపన చేయాలనీ, పర్యావరణంను కాపాడాలని విద్యార్థులు ప్రజలను కోరారు. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోవడం వల్లే వర్షాలు సమృద్ధిగా కురువడం లేదని, ప్రతీ ఒక్కరి బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్లాస్టిక్ ను నివారించాలనీ విద్యార్థులు కోరారు.

## ఖరీఫ్ ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి రాబోయే ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 1వ తేదీ నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, ఇతర సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని, కనీస మద్దతు ధర (మీఎ్రా), ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానానికి సంబంధించిన వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం గుర్తించిన సన్న రకం ధాన్యం వివరాలను పోర్టల్‌లో ఖచ్చితంగా నమోదు చేసి, సంబంధిత కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ఎటువంటి జాప్యం లేకుండా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఐ=ఐూ, సహకార శాఖలు సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన 16 మౌలిక సదుపాయాల ప్రమాణాలు తప్పనిసరిగా అమలయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులతో ముందస్తు సమన్వయం చేసుకొని, ప్రారంభంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన హమాలీలు, లారీలను ముందుగానే అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిబంధనలు, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, గ్రేడింగ్ తదితర అంశాలను కచ్చితంగా పాటించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజాత, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లయ్ స్వప్న, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి మహమ్మద్ రియజుద్దీన్, డి.సి.సి.ఓ సుధాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు పోషణ్ మా కార్యక్రమం




ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం కంచికచర్ల గ్రామం లో ప్రోటీన్ ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా పిల్లలు ఎదుగుదల లోపాలు, రక్తహీనత తగ్గించవచ్చని సూపర్వైజర్ షేక్ కరిమ తెలిపారు సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ్ మా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కునికినపాడు అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తృణధాన్యాలు, చిరుధాన్యాలు,పళ్ళు, కూరగాయలు, సోయా, పాలు, పాల పదార్థాలు ఆహారంలో క్రమం తప్పకుండా ఉండేలా చూసుకోవాలన్నారు, చిన్నపిల్లలు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని మొలకెత్తిన గింజల్లో ప్రోటీన్ ఉంటుందని ఆహారంలో వైవిధ్యం ఉండేలా చూడాలని చెప్పారు, అనంతరం అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు టి వేణు, పద్మజ,ఇతర అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


## రోజున సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశానికి అందరూ పాల్గొనాలి మీ కర్నాటి




తేదీ, 12,9,2026, రోజున హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మరియు బాలగోని బాలరాజ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో జరుగు రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ సామాజిక వర్గానికి చెందినటువంటి రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు బీసీ ముద్దుబిడ్డలు మరియు బిసి ఉద్యమకారులు బీసీ కవులు కళాకారులు బీసీ స్వాతంత్ర సమరయోధులు మరియు విద్యావంతులు మేధావులు మాజీ ప్రొఫెసర్లు ప్రస్తుత ప్రొఫెసర్లు మేధావులు ప్రతి ఒక్క బీసీ నాయకుడు బిసి సంఘాల నాయకులు బీసీ చైతన్యవంతులు బీసీ విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం రౌండ్ టేబుల్ సమావేశానికి మీరందరూ పాల్గొనాలని మీ అందరి అభిప్రాయాలు తెలియపరచాలని కలిసి ఉంటే కలదు సుఖం మన బీసీ సమాజం అందరం కూడా ఏకతాటిపై నిలిచి బీసీలు అంటే ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కనువిప్పు కలిగించాలని మనందరం కూడా ఐక్యమత్యంతో చిరంజీవి గారి ఆధ్వర్యంలో ఒకే గొడుగు కింద ఒకే మాట ఒకే బాట అదే మాట అదే బాట బీసీల బాట వివిధ కులాలకు సంబంధించిన ప్రతి ఒక్క బీసీ నాయకులు తప్పకుండా పాల్గొనాలని పాల్గొంటారని మీ అందరికీ మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ కర్నాటి మనోహర్ బి సి ఐ ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మీ అందరి అభిమాని కర్నాటి మనోహర్ మహేశ్వరం

## వినోబాభావే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్


స్వర్గస్తులు ఆచార్య వినోబా భావేగా పేరు పొందిన వినాయక్ నరహరి భావే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వినాయక్ నరహరి భావే గారి జననము 11 సెప్టెంబర్ 1895 రోజున మరణము 15 నవంబర్ 1982 స్వాతంత్ర సమరయోధుడు గాంధీయవాది మహాత్మా గాంధీకి ఆధ్యాత్మిక వారసుడు వినాయక్ నరహరి భావే 11 సెప్టెంబర్ 1895 మహారాష్ట్ర మరణము 15 నవంబర్ 1982 వయసు 87 సంవత్సరములు స్వాతంత్ర సమరయోధుడు గాంధీయవాది జననము మహారాష్ట్రలోని గగోదేలో 11 సెప్టెంబర్ 1895 రోజున ఒక సాంప్రదాయ చిత్ పవన్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు బాల్యములో ఈయన భగవద్గీత చదివి స్ఫూర్తి పొందాడు ఈయన మహాత్మా గాంధీతో పాటు భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన పోరాటానికి గాను 1932లో జైలుకు వెళ్లాడు జైలులో సహా ఖైదీలకు తన మాతృభాషపై మరాఠీలో భగవద్గీత పై కొన్ని ఉపన్యాసాలు ఇచ్చాడు అత్యంత స్ఫూర్తిదాయకమైన ఈ ఉపన్యాసాలే ఆ తరువాత టాక్స్ ఆఫ్ ది గీత అన్న పుస్తకముగా వెలువడ్డాది ఈ పుస్తకము దేశ విదేశాల్లో అనేక భాషల్లోకి అనువదించబడింది వినోబా ఈ ఉపన్యాసాలకు ప్రేరణ మానవతీతమైనది తన ఇతర రచనలు సమసిపోయిన ఈ ఉపన్యాసాల ప్రభావం మాత్రం ఎప్పటికీ ఉండిపోతుందని నమ్మాడు సంఘసంస్కర్త భారతదేశంలోని పల్లెల్లో జీవించే సగటు జీవి అనుభవించే కష్టాలకు సమస్యలను అన్వేషించడంలో చాలా కృషిని చలిపాడు కొన్నింటికి ఆధ్యాత్మిక ధోరణి సమంజసం అని కూడా భావించాడు ఈ ధోరణి క్రమేణ సర్వోదయ ఉద్యమానికి దారి తీసింది వినోబా భార్యతో మమేకం చెందిన మరొక మహత్తర కార్యక్రమం భూదాన ఉద్యమం నూతనతరహాలు నడిచిన ఈ భూదాన ఉద్యమం ప్రచారంలో భాగంగా దేశం నలుమూలల పాదయాత్ర చేశారు ప్రతి భూకమందుని వ్యక్తిగతంగా తనను కొడుకుగా భావించి కొంతైనా భూమిని ఇవ్వాలని ప్రార్థించాడు అలా సేకరించిన భూమిని పేదలకు దానం ద్వారా పంచి పెట్టాడు అహింస ప్రేమలను మేళవించిన విధంగా




